సూర్య
నేటి దినపత్రిక
16వ వసంతంలోకి...
శనివారం 8 జులై 2023



## మత్స్య ఉత్పత్తుల రంగం

# కీలకం

**2047 నాటికి దేశాభివృద్ధికి ప్రధాని దిశా నిర్దేశం**

**కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : భారతదేశ జీడీపీలో మత్స్య ఉత్పత్తుల రంగం ప్రధానమైనదని కేంద్ర సముద్ర విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో 7లో...

# మత్స్యా ఉత్పత్తుల రంగం కీలకం

(మొదటిపేజీ తరువాయి)

సముద్ర సమాచారం, సలహా సేవలపై భారీ అవగాహన కార్యక్రమం శుక్రవారం స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో నిర్వహించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తదితరుల సమక్షంలో కేంద్ర మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం హైదరాబాద్ వారు మత్స్యకారులు చేపల వేట యజమానులకు నిరంతరం సముద్ర సమాచారం అందిస్తున్నారని, సునామీ వంటి ప్రకృతి విపత్తుల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారని అన్నారు. సముద్రంలో చేపలు సమృద్ధిగా దొరుకు ప్రాంతాలను గుర్తించి మత్స్యకారులు బోటు యజమానులకు తెలియజేస్తూ, సముద్రంలో ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించి హెచ్చరించడం వంటి బృహత్తర సమాచారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓ షన్ ఇన్ఫర్మేషన్ సిస్టం వారు వారి కార్యకలాపాలను సముద్ర సంబంధిత సమాచారాన్ని మత్స్యకారులకు నేరుగా/ ప్రత్యక్షంగా వివరించి అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా భారతదేశ తూర్పు, పశ్చిమ తీరాలలో నిర్వహించ తలపెట్టిన 5 వర్క్ షాపులలో మొదటిగా ఆంధ్రప్రదేశ్లో మచిలీపట్నంలో నేడు వర్క్ షాప్ ఏర్పాటు చేయడం మనందరికీ ఆనందదాయకం అన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతికత ద్వారా సముద్ర సమాచారం, సలహా సేవలు అందజేయడం ఆత్మ నిర్భర్ భారత్ (భారతదేశ స్వావలంబన)కు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. సునామీ వంటి ప్రకృతి విపత్తులకు సంబంధించిన ముందస్తు హెచ్చరికలు తీర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేకించి మత్స్యకారులకు ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ఎంతగానో ఉపయోగమన్నారు. చేపల వేట మీద ఆధారపడి మత్స్యకారుల జీవితాలు ఆర్థికంగా బలోపేతం చెందడానికి అవసరమైన ఆధునీక సౌకర్యాలు కల్పిస్తూ మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, పనులు పూర్తి కావచ్చాయని అన్నారు. రాష్ట్రంలో మరో ఏడు హార్బర్ల నిర్మాణం జరుగుతోందన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ చేపల వేట ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదని అన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో సముద్రంలో మత్స్య సంపద ఉన్న ప్రదేశాలను గుర్తించి అట్టి సమాచారం మత్స్యకారులకు చేరవేయడం ద్వారా వారికి సమయం, ఇంధనం ఆదా అవుతాయన్నారు. మత్స్యకారులు మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని సముద్ర సమాచార సేవలు పొందవచ్చు అన్నారు. జిల్లాలో మత్స్యకారులకు ఈ విషయాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ మత్స్యకారులకు అందించే ముఖ్య ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది అన్నారు. మచిలీపట్నంలో రీజనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి విన్నవించారు. పార్లమెంటు సభ్యుని నిధులు, సి ఎస్ ఆర్ ఫండ్స్ తో ఆధునిక సాంకేతిక వ్యవస్థ కలిగిన ఆధునిక బోటు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ హరిహరన్, ఇం కాయిస్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస కుమార్, భూ విజ్ఞాన శాస్త్రం మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ సెంథిల్ పాండియన్ ఈ కార్యక్రమంలో పాల్గొని మత్స్యకారులకు అందించే సేవలు వివరించారు. కొచ్చిన్ షిప్ యార్డ్ వారు డీప్ సీ ఫిషింగ్ గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మత్స్యకారులకు కేంద్రమంత్రి జెమిని డివైస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్నకుమారి, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు చింత గోవిందరాజులు తదితరులు, పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.